తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
26 ఆగస్టు 2025





# ఘట్కేసర్‌లో రైతుల ట్రాక్టర్ ర్యాలీ

## కలెక్టర్‌కు వినతిపత్రం

**ఘట్కేసర్, ఆగస్టు 25 జనం సాక్షి :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో ఘట్కేసర్ మండల రైతులు, అఖిలపక్ష నాయకులు సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఘట్కేసర్ శివారెడ్డిగూడ హనుమాన్ టెంపుల్ నుంచి కలెక్టరేట్ వరకు ట్రాక్టర్లతో ర్యాలీగా వెళ్లిన రైతులు, ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ గేటు వద్ద ధర్నా చేశారు. కలెక్టరేట్ గేటు వద్ద పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో రైతులు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ రాధికా గుప్తాను కలిసి వినతిపత్రం అందజేసి, రుణమాఫీని తక్షణం అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు రుణమాఫీ సాధన సమితి కన్వీనర్ కంట్లం గౌరీ శంకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, కొమ్మిడి శోభా రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, కొమ్మిడి దామోదర్ రెడ్డి, బొడిగె శ్రీను, వరద చెన్నప్ప, కంట్లం వీరారెడ్డి, బొక్క కృష్ణారెడ్డి, చిలుకూరి ఆనంద్, కట్ట మధుసూదన్, గడిల సంజీవ రెడ్డి, దొంతులపల్లి వీరారెడ్డి, అర్థద బుచ్చిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, బీ రెడ్డి రవీందర్ రెడ్డి, పడమటి ప్రతాపరెడ్డి తదితర రైతులు, అఖిలపక్ష నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా సైబరాబాద్!

## హైదరాబాద్ జంక్షన్ పాయింట్‌గా మారిన వైనం

- ఇతర రాష్ట్రాల నుంచి మాదకద్రవ్యాల రవాణా
- బహిర్గతమైన ఘటనలు: కేవలం మచ్చుకేనా?
- ఒడిశా గంజాయి, బెంగళూరు డ్రగ్స్‌కు హైదరాబాద్ కేంద్రం
- గచ్చిబౌలిలో తాజా రేవ్ పార్టీ: వెలుగులోకి రాని వాస్తవాలు
- డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పాలకులదే: సామాజికవేత్తల హెచ్చరిక

*శేరిలింగంపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి) : డ్రగ్స్ మహమ్మారి నగరాన్ని కుదిపేస్తూనే ఉంది. గతంలో అత్యంత రహస్యంగా కొన్ని వర్గాలకే పరిమితమైన డ్రగ్స్ మెల్లగా తన జడలు విప్పి ప్రస్తుతం హైదరాబాద్ మహానగరాన్ని కుదిపేస్తుంది. పిల్లలు మొదలు వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ దీనికి దాసోహం అంటూ విశ్వం నగరాన్ని మత్తుపదార్థాల అడ్డగా మారుస్తుండడం ఆందోళన కలిగించే అంశం. అనధికార లెక్కల ప్రకారం జూనియర్ కాలేజీలు మొదలు ఇంజనీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలలో కేఫ్ లను నిర్వహించినంత సులభంగా దొడ్డి దారిన మాదకద్రవ్యాలను, గాంజాను విద్యార్థులకు చేరవేస్తూ యువతను మత్తులోకి దించి వారి జీవితాలతో చెలగాటమాడుతున్న డ్రగ్స్ ను నిజాయితీగా నియంత్రించడానికి ఇప్పటివరకు సరైన ప్రక్రియ, ప్లానింగ్ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం అంటే అతిశయోక్తి కాదు.*





➢ మెయిన్‌లో..

### కొండాపూర్ రైల్వే వంతెన వద్ద

# రోడ్డు గుంతల రిపేరీ: జేఏసీ కృషి



**ఘట్కేసర్, ఆగస్టు 25 జనం సాక్షి :** ఘట్కేసర్ మున్సిపాలిటీలోని కొండాపూర్ రైల్వే వంతెన ఇరువైపులా రోడ్డుపై ఏర్పడిన గుంతలను జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో రిపేరీ చేశారు. గుంతల్లో మట్టి పోసి, రోడ్ రోలర్‌తో సమం చేసి రోడ్డును సరిచేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, జేఏసీ సభ్యులు అల్లు కమలాకర్, డి. సిరాజ్, నాయకులు భోగ అర్జున్, దీకొండ రఘు తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ జయంతి సందర్భంగా అంబేద్కర్ నిత్య పూలమాల కార్యక్రమం

**ఘట్కేసర్, ఆగస్టు 25 జనం సాక్షి :** మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడమే డా. బాబాసాహెబ్ అంబేద్కర్, బిందేశ్వరి ప్రసాద్ మండల్ యాదవ్‌లకు నిజమైన నివాళి అని ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ సభ్యులు పేర్కొన్నారు. ఘట్కేసర్ చౌరస్తాలో ప్రతి వారం నిర్వహించే 228వ వారం నిత్య పూలమాల కార్యక్రమంలో అంబేద్కర్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిలుగురి సుధాకర్ (మాజీ అధ్యక్షుడు, అరుంధతి యువజన సంఘం, మర్పల్లిగూడ) పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీపీ మండల్ 107వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండ వేసి గౌరవం తెలిపారు. డా. అంబేద్కర్ రాజ్యాంగం రూపొందించడం వల్లే బహుజనులు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా అగ్రవర్ణాలతో పోటీపడే స్థాయికి ఎదిగారని సుధాకర్ పేర్కొన్నారు. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల జాతిపిత అని కొనియాడారు. నిత్య పూలమాల కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం తెస్తున్న మీసాల అరుణ్ కుమార్‌కు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42% బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం అమలు చేసినప్పుడే బీపీ మండల్‌కు నిజమైన నివాళి



లభిస్తుందని సుధాకర్ అన్నారు. అరుణ్ కుమార్ మాట్లాడుతూ, మండల్ కమిషన్‌లోని 40 సిఫార్సుల అమలే అంబేద్కర్, మండల్‌లకు నివాళి అని, గ్రామగ్రామాన బీపీ మండల్ జయంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్కూరి నర్సింగ్ రావు (అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం, ఘట్కేసర్ మున్సిపాలిటీ), బండారి రాందాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఇడబ్ల్యూఎస్ కాలనీ), మీసాల రాజేష్ కుమార్ (అధ్యక్షుడు, ఎస్సీ సెల్, బీఆర్ఎస్ పార్టీ, పోచారం మున్సిపాలిటీ), సీ. నారాయణ, కడప రవి, బొడ్డు నర్సింగ్ రావు, సీ. వంశీ, సీ. నిఖిల్, సీ. వికాస్, సీ. ఉపేందర్, సీ. ముఖేష్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

### జితేందర్ కుమార్ నాయక్

## ఓఎల్డీగా బాధ్యతలు స్వీకరణ



**ఓయూ ఆగస్టు 25 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ ఓఎల్డీగా డాక్టర్ ఎస్. జితేందర్ కుమార్ నాయక్ కొత్తగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన బాల్య మిత్రులు పి. గిరి ప్రసాద్, ఎం. స్వామిదాస్ కలిసి ఆయనను శాలువా కప్పి, పూల బొకేతో అభినందించారు. జూయాలజీ డిపార్ట్మెంట్లో సీనియర్ ప్రొఫెసర్గా, సైన్స్ విభాగపు డీన్గా సేవలందించిన డాక్టర్ నాయక్ పదోన్నతిపై ఈ బాధ్యతలు చేపట్టారు. ఉన్నత పదవికి చేరుకున్న మిత్రుడిని చూసి వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, ఓఎస్‌ఓ జితేందర్ కుమార్ నాయక్ మిత్రులను యూనివర్సిటీ రిజిస్టార్ నరేష్ రెడ్డికి పరిచయం చేశారు.

## హైదరాబాద్: ఓయూ పరిసరాల్లో హై అలర్ట్



**ఓయూ ఆగస్టు 25 (జనంసాక్షి):** హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) పరిసరాల్లో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హై అలర్ట్ ప్రకటించారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. సీఎం పర్యటనను అడ్డుకుంటామని పలు విద్యార్థి సంఘాలు ప్రకటించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే బీఆర్ఎస్వీ నేతలను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఓయూ మార్గంలో ఇరువైపులా కంచెలు ఏర్పాటు చేసి, క్యాంపస్‌లో భారీగా పోలీసులను మోహరించారు. ఇది ఇలా ఉండగా అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని కొనసాగించలేవు రేవంత్ రెడ్డి అని.ఇదేనా ఇందిరమ్మ పాలన అంటే, ఇందిరమ్మ పాలన అంటే అక్రమ అరెస్ట్ లేనా....? బిఆర్ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.తుంగ బాలు.రేవంత్ రెడ్డి ఓయుకి రావడానికి సందర్భంగా ముందస్తు అరెస్టు చేసినా పోలీసులు వారి తార్నాక నివాసంలోని అక్రమ అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఆయన వాపోయారు.

## అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 25 (జనంసాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన భూగర్భ నీటి పంపు సెట్టును డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి ఉంటుందన్నారు. అనంతరం మల్లికార్జున స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ముఖ ద్వారంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు బాబుగౌడ్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు ప్రవీణ్ కుమార్, సభ్యులు రవీంద్ర చారి, జయశ్రీ, వెంకటేష్ గౌడ్, కిరణ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంద్ర గౌడ్, పాపిరెడ్డి, అజాం, మద్ది శ్రీను, త్రివేణి, నాగరాజు, ప్రభాకర్, హనుమంతు, వైశ్య సంఘం నాయకులు పార్శీ ప్రకాష్ గుప్తా, నేతి శంకర్ గుప్త, తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగురి ప్రవీణ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) కృషి చేస్తుంది

- జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 25 (జనంసాక్షి):** జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ లిస్టు సంఘం (టియుడబ్ల్యూజె) నిరంతరం పాటుపడుతుందని మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. సోమవారం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ సంఘం పటిష్టత కోసం సభ్యులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ందరికీ సభ్యులుగా నమోదు చేయాలని సూచించారు. సంఘంలో సభ్యులైన వారి వివరాలు కార్మిక శాఖలో నమోదు చేయించబడతాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు జర్నలిస్టులకు అందుతాయన్నారు. ఐక్యమత్యంతో ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబాలు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యవర్గ సభ్యులంతా సభ్యత నమోదులను చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుకు బాధ్యులను నియమించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రా చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, శ్రీనివాస్, పాషా పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

- గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే
- కోటి రూపాయల నగదు , ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాడ్ చేసిన బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఆగస్టు 25 (జనంసాక్షి):** రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ వారు కోరడం జరిగింది. గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో 5 గురు మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే తెలిపారు.మృతులు రాజేంద్ర రెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ కు సహాయం అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ కి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలసిన.అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.

## నల్ల చెరువు కొలనును వెంటనే అందుబాటులోకి తేవాలి

- అధికారులకు సూచించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్ ఆగస్టు 25 (జనంసాక్షి):** ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని కొలనును వెంటనే అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కొలనును శుభ్రం చేయడంతో పాటు కొత్త నీటితో నింపాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేలా సౌకర్యాలను కల్పించాలన్నారు. సోమవారం ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి ,మున్సిపల్ అధికారులతో కలిసి కొలనును సందర్శించి చేపట్టాల్సిన పనులను గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల్లా గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ ,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ,ట్రాఫిక్ సి ఐ నాగరాజు ,శానిటేషన్ డి ఈ చందన ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,తెల్కల మెహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,జనగాం రామకృష్ణ,బుసం రఘునాథ్ రెడ్డి,గొరిగే మహేష్, మంద మురళీకృష్ణ రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, అల్వాలా భాస్కర్,వర్కల మధన్ గౌడ్,తోకట రాజు, బకారం అరుణ్, కాటేపల్లి విజయ్ గుప్తా, సతీష్ గౌడ్, నాగూర్ బాషా,చింతకింది శ్రీనివాస్, మల్లికార్జున,ప్రశాంత్ రెడ్డి,బట్కర్ కుమార్, రంగుల శేఖర్,శివ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీ వివేకనందను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సంక్షేమ సంఘం నాయకులు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 25 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ బ్యాంకు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. సంక్షేమ సంఘం సభ్యులు ఐక్యమత్యంతో ఉండి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సంక్షేమ సంఘం నాయకులు ప్రజల కు, నాయకులకు మధ్య వారధిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు జి సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్ కృష్ణ కుమార్ గౌడ్, సలహాదారులు బి సర్వేశ్వరరావు, జి జగదీశ్వర రావు, ఉపాధ్యక్షులు జి మల్లేష్, పి ఎస్ రమేష్, ప్రధాన కార్యదర్శి ఆర్ కృష్ణ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ బి శ్రీనివాస్ రావు, పి వెంకట్ రెడ్డి, కోశాధికారి పి శ్రీనివాస్, సభ్యులు పి బసంత్, ఎస్ శ్రీనివాస్ రెడ్డి, జి శ్రీధర్, ఏ పెంటయ్య, ఆర్ బాలయ్య, సి సురేష్, ఆర్ఎస్ రాజేశ్వర్ రెడ్డి, కే సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలి

- మంత్రి శ్రీధర్ బాబుకుని కలిసిన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 25 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయ కులు కూన శ్రీశైలం గౌడ్ ఇన్చార్జి మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును కలి సి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి వెంటనే నిధులను మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. నియోజవర్గంలో అభివృద్ధికి వెంటనే ఎదురు మంజూరు చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు అంగీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జీనియస్ గ్రామర్ హై స్కూల్లో ఆటల పోటీలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** జగన్ గూడాలోని జీనియస్ గ్రామర్ హై స్కూల్ యొక్క కరస్పాండెంట్ జకముకల కిష్టారెడ్డి, ప్రిన్సిపల్ కల్పనా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆంటోనీ ఎడ్విన్ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోనే హనుమంత రెడ్డి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ట్రస్మా , విజ్ఞాన్ భారతి విజ్ఞాన్ భారత్ గ్రూప్ ఆఫ్ స్కూల్ తుంకుంట , ట్రస్మా మేడ్చల్ డిస్టిక్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్స్ రచన గ్రామర్ హై స్కూల్ జవహర్ నగర్, జంగారెడ్డి విజ్ఞాన్ భారతి దాక్ష గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ లు పాల్గొనగా నిర్వాహకులు అతిథులను శాలువాతో సత్కారించి సన్మానించారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమే అని వివ రించారు ఆటలలో పాల్గొనడం వల్ల మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని వివరించారు. నిర్వహించినటువంటి ఆటలు కబడ్డీ, కోకో, వాలీ బాల్ పోటీలలో జీనియస్ గ్రామర్ హై స్కూల్ జగన్ గూడా, మజీద్ పూర్ కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ , తుంకుంట విజ్ఞా న్ భారతి ,విజన్ హై స్కూల్ తుంకుంట, శ్రీటీ చైతన్య మజీద్ పూర్, జైన్ హెరిటేజ్ మజీద్ పూర్ పాఠశాలల విద్యార్థులు, పిఈటి,కోచ్‌ల యొక్క సహాయ సహకారాలతో విద్యార్థులకు చక్కని శిక్షణ ఇచ్చి ఒక రోజు కార్యక్రమం విజయవంతం చేశారు.

# రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు పోరాడుదాం

- ఆర్ కృష్ణయ్య సత్య గ్రహ దీక్షకు పూర్తి మద్దతు
- జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్
- హైదరాబాద్ సత్యాగ్రహ దీక్షకు బయలుదేరిన బీసీ నేతలు



**తాండూరు అగస్టు 25(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు పోరాడుదమని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ అన్నారు .స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను సాదనే లక్ష్యంగా సోమవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేస్తున్న సత్యగ్రహ దీక్షకు జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, బిసి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ సుకుర్ ఆధ్వర్యంలో పలువురు బిసి నాయకులు హైదరాబాద్ కు బయలుదేరారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు అమలు సామాజిక న్యాయానికి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతాయని రాష్ట్ర ప్రభుత్వం ఆర్టికల్ 246 కింద తన అధికారాలను వినియోగించుకొని అసెంబ్లీలో చట్టం పాస్ చేయాలని ,రాష్ట్రంలో 14 బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని ఇప్ప టికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీ బిల్లుకై 42 శాతం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై చట్టం తేవాలని డిమాండ్ చేశారు.సత్యాగ్రహ దీక్షకు మద్ద తుగా బిట్టు వెంకటేష్ పవన్ కుమార్ సత్తార్ శ్రీశైలం వివేక్ మల్లేశం జి షాన్ గోపాలకృష్ణ యాదవ్ రాఘవేంద్ర చారి వన్నచెడ్ రాములు మహబూబ్ మియా గౌరీ తిప్పన్న సంపత్ కుమార్ మహమ్మద్ లియాకత్ వడ్డే పరశురాం బొం కూరు విగ్నేష్ జహంగీర్ భాష చాకలి గుండప్ప చంద్రవంచ సురేష్ కాశప్ప ఉన్నారు.

## సీలింగ్ రైతుల శాంతియుత పోరాటంపై పోలీసుల దౌర్జన్యం

- సిపిఎం ఆగ్రహం
- అనాజ్‌పూర్ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందంటూ జాన్ వెస్లీ



**అబ్దుల్లాపుర్‌మెట్, ఆగస్టు 25 (జనంసాక్షి):** అనాజ్‌పూర్ గ్రామంలోని సీలింగ్ రైతులపై పోలీసులు ప్రదర్శించిన పైశాచిక వైఖరిపై సిపిఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ గ్రామ సర్వే నంబర్లు 274, 275, 276, 277, 278, 281లో రైతులకు ఇప్పటికే 1991లో 125 ఎకరాల భూమికి సంబంధించి పట్టాలు, పాసుపుస్తకాలు జారీ చేశారని గుర్తు చేశారు.రైతులు తమ భూముల పైకి వెళ్లి సాగు చేసుకోవాలనగా పోలీసులు అడ్డుకోవడం, దౌర్జన్యం చేయడం అన్యాయం అని మండిపడ్డారు. రైతు బంధు, రైతు బీమా వంటి సౌకర్యాలు అందుబాటులోకి రావడానికి భూములను ఆన్లైన్లో చేర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.“అరెస్టులు, కేసులు చూపించి ఎర్రజెండాను భయపెట్టలేరు. ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాం” అని జాన్ వెస్లీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి ఈ. నర్సింహ్మా, నాయకులు గుండె శివకుమార్, ముత్యాలు, సుమలత, లింగస్వామి, బాలరాజు, యాదయ్య, బిక్షపతి, జంగయ్య, రాములు, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎటిసి సెంటర్స్ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- ఎంఈఓ వేంకటయ్య




**తాండూరు అగస్టు 25(జనంసాక్షి):** తాండూర్‌లో నూతనంగా ఏర్పాటు అయినా ఎటిసి సెంటర్ ను తాండూర్ నియోజకవర్గ పరిధిలో గల ఎంఈఓలు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్స్, ప్రైవేట్ విద్య సంస్థల ఉపాధ్యాయలతో పాటు పలువురు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మంగా ఐటీఐలను ఏటీసీలుగా మార్చి ప్రస్తుతం ఉన్న టేక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు ఉపమెగపడే విధంగా నూతన కోర్సులను రూపొందించడం సంతోషకరమైన విషయామని,దానికి అనుగుణంగా మన తాండూర్ నియోజకవర్గలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషితో తాండూర్ ఏటీసి సెంటర్‌లో కూడ ఆరు కోర్సులో 172సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ నెల 28 వరకు విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని విద్యార్థులు ఈ సువర్ణ అవకాశన్ని సద్వినియోగం చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయన్న ఏటీసీ ప్రిన్సిపాల్, తాండూర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మల్లినాతప్ప,బషీరాబాద్ ప్రిన్సిపాల్ నర్సింహా రెడ్డి, పెద్దేముల్ ప్రిన్సిపాల్ నర్సింహులు, ఎంఈఓలు నర్సింగ్ రావు,రమేష్, రాములులతో పాటు పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఉపాధ్యాయలు పలువురు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలు

- దోమ మండల విద్యాధికారి వెంకట్




**దోమ ఆగస్ట్ 25 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని దోమ మండల ఎంఈఓ వెంకట్, కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యా నాయక్ అన్నారు. సోమవారం దోమ మండలంలోని “మెట్టుగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో” విద్యార్థులకు టై,బెల్ట్, ఐడి కార్డ్, మరియు షూస్, మరియు యూనిఫాం, పంపిణీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు షూస్ ఇప్పించిన తండా యువకుడు చందర్ గారిని వారు అభినందించారు. అనంతరం వారిని సన్మానించారు. అనంతరం పాఠశాలలో పలు రికార్డులను విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు రాకేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనంద్, తాండ పెద్దలు చందర్, రవి,నరేష్,పాల్గొన్నారు.

## అమ్మవారి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 25 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఆయి మాత దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి అవతరణ దినోత్సవం, దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు రాజకుమార్, గుబ్బల లక్ష్మీనారా యణ, ఆలయ కమిటీ సభ్యులు మంగీలాల్, ఉపాధ్యక్షులు అర్జున్లాల్,ట్రెజరర్ బావర్ లాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డీలర్ల కమిషన్ వెంటనే చెల్లించాలి

- నిరసన వ్యక్తం చేసిన రేషన్ డీలర్లు



**తాండూర్ ఆగస్టు 25( జనంసాక్షి):** తమకు చెల్లించాల్సిన ఐదు నెలల కమిషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తాండూర్ డివిజన్ కు సంబం ధించిన రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేశారు.సోమవారం తాండూర్ డివిజన్ పరిధిలోని యాలాల్,పెద్దేముల్ బషీరాబాద్ తాండూర్ తహసిల్దార్ కార్యాల యం వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం వినతి పత్రాలను అందిం చారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు రమేష్ సింగ్, ప్రకాష్, అంజప్పలు మాట్లా డుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రేషన్ డీలర్లు ప్రతినెల పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కానీ గత ఐదు నెల లుగా ప్రభుత్వం మాకు రావాల్సిన కమిషన్ అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మూడు నెలల బియ్యం పంపిణీ ఉదయం నుంచి సాయంత్రం వరకు పంపిణీ చేశామని అన్నారు. గత ఐదు నెలలుగా కమిషన్ రాకపోవడంతో మేము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు రావాల్సిన కమిషన్ బకాయిలను చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన రేషన్ డీలర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా కళ్యాణలక్ష్మి

- షాదీ ముబారక్ పథకాలు



**అల్వాల్, ఆగస్ట్ 24(జనంసాక్షి):** పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మల్కాజ్గిరి నియోజకవర్గంలో 49 లబ్ధిదారులకు అల్వాల్ తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, తహసిల్దార్ రాములు చేతుల మీదుగా లబ్ధిదారులు చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు అండగా నిలిచే ఈ పథకాలు ఎన్నో కుటుంబాలకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. అయితే, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అమ్మాయికి తులం బంగారం ఇస్తామని ప్రకటించినా ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి, శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, డిప్యూటీ తహసిల్దార్ పృథ్వి, ఆర్ఐ రమ్య, సత్యనారాయణ, నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శ్రీనివాస్, ఢిల్లీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆటో తడి చెత్త పొడి చెత్త పై

## విద్యార్థులకు అవగాహన



**నిజాంపేట్ ఆగస్టు 25(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు బౌరంపేట లోని డంపింగ్ యార్డ్ ను సందర్శించడం వారికి అవగాహన కల్పించారు జరిగ,ఇంటి నుంచి సేకరించిన చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి స్వచ్ఛ ఆటో ద్వారా డంపింగ్ యార్డ్ కి పంపించడం జరుగుతుంది, అక్కడ కు వచ్చిన తడి చెత్త పొడి చెత్తను, వేరువేరు ప్రాసెస్ ద్వారా వేరు చేస్తారు తడి చెత్తను విండో కాంపోస్ట్ ద్వారా ఎరువుగా తయారు చేస్తారు, పొడి చెత్తను రీసైకిల్ చేసి సేల్ చేస్తారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది మహిళా గ్రూప్ మెంబర్స్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు అగస్టు 25(జనంసాక్షి):** తోటి మానవునికి ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేయడమే మానవత్వ లక్షణమని ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూరు మండల పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో తాండూరు బ్రిడ్జి పై ఓ పెద్దమనిషికి ప్రమాదం జరగడంతో అదే బ్రిడ్జి పై వెళ్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రమాద సంఘటనను చూసి కారులో నుండి దిగి దగ్గరుండి ఆటోలో ఎక్కించి, ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదానికి గురైన వ్యక్తికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

# డీజే వద్దు..భజన ముద్దు

- వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి
- పెద్దేముల్ మండల కేంద్రంలో శాంతి సమావేశం
- తాండూరు రూరల్ సీఐ నగేశ్

**పెద్దేముల్, ఆగస్టు 25(జనంసాక్షి):** వినాయక చవితి వేడుకలను, మిలాద్ ఉన్ నబీ పండుగలను ప్రశాంతంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తాండూరు రూరల్ సీఐ నగేశ్ కోరారు. సోమవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ వేణుకుమార్ ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ మేరకు వినాయక మండప నిర్వాహకులకు రూరల్ సీఐ నగేశ్ పలు సూచనలు చేశారు. అనంతరం సీఐ నగేశ్ మాట్లాడుతూ.. వినాయక మండప నిర్వాహకులు తమ మండపాల ఏర్పాటు గురించి ప్రభుత్వం రూపొందించిన లింక్‌లో వివరాలు పొందుపరచాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడం ద్వారా నిమజ్జనంకు సిబ్బందిని కేటాయించడానికి వీలుంటుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన విగ్రహాలను పెట్టుకొని భక్తిశ్రద్ధలతో పూజించాలని సూచించారు. మండపాలను విద్యుత్ స్థంబాలు, రహదారులకు మధ్యకాకుండా సురక్షితమైన ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విగ్రహాలను మండపాలకు తరలింపు, నిమజ్జనం చేసే సమయంలో పోలీస్ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా ఎట్టి పరిస్థితుల్లో డీజేలకు అనుమతి లేదని, ప్రతి ఒక్కరూ బ్యాండ్ ద్వారా లేదా చిన్న సౌండ్ బాక్సులు పెట్టుకొని వెళ్లాలని తెలిపారు. వినాయక మండపాల దగ్గర పూజ సమయంలో మైకుల్లో అత్యధిక సౌండ్ పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగించరాదని తెలిపారు. మంటపాల వద్ద భారీస్థాయిలో జన సమూహం ఉండకుండా.. వాలంటీర్లు మంటపాల బాధ్యత తీసుకొవాలని చెప్పారు. మండపాల దగ్గర ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా నిర్వాహకులు పూర్తి బాధ్యత తీసుకోవాలని సూచించారు. మండపాల పరిసరాల్లో జూదం, మద్యం సేవించడం ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు పూర్తిగా నిషేధం అని తెలిపారు. ఈ సమావేశంలో మండల తహశీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఇంచార్జి ఎంపీడీఓ రతన్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మత పెద్దలు, యువజన సంఘాల సభ్యులు వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# అమర్ మోటర్స్ సేల్స్ సర్వీస్ సెంటర్" ప్రారంభించిన

- మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి



**బోడుప్పల్ ఆగస్టు 25(జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "అమర్ మోటర్స్ సేల్స్ సర్వీస్ సెంటర్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, లేతాకుల మాదవి రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీర్జాదిగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు వాహనాల విక్రయం, మరమ్మత్తులు, సేవలు ఒకే దగ్గర లభించటం సంతోషకరమని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలిగే విధంగా సెంటర్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అమర్ మోటర్స్ యాజమాన్యం మాట్లాడుతూ, వినియోగదారులకు అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన సర్వీసులు అందించడమే తమ లక్ష్యమని, స్థానిక కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పోచారం మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, చెరుకు పెంటయ్య, జావీద్ ఖాన్, ప్రభు, జిలాని పాషా, యాసారం శ్రీనివాస్, అశోక్, శ్రీకాంత్, శంకర్ రావు,అమర్ పటేల్, మధు, కిరణ్ నాయక్, రాజశేఖర్రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొని యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

# భాగ్యనగర్ ఎన్క్లేవ్‌లో డ్రైనేజీ పనుల శంకుస్థాపన



**అల్వాల్, ఆగస్ట్ 24(జనంసాక్షి):** మల్కాజ్గిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దటం తన మొదటి కర్తవ్యం అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మచ్చ బొల్లారం డివిజన్ భాగ్యనగర్ ఎన్క్లేవ్‌లో ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జలమండలి అధికారి సాంబయ్య, కాలనీ వాసులు సాయి రెడ్డి, రవికుమార్, రజనీకాంత్, ప్రసాద్, జోసెఫ్, ప్రియాంక పాల్గొన్నారు. నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్ హాజరయ్యారు.

# అక్రమ నిర్మాణాలను తొలగించాలని సిపిఐ

## ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి



**నిజాంపేట్ ఆగస్టు 25(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21,22 వెనకాల గల ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్ 233/15లో స్థలం కబ్జా చేసి నిర్మించిన రెండు విల్లల అక్రమ నిర్మాణాల పై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాఅడిషనల్ కలెక్టర్ విజేయందర్ రెడ్డి కి సోమవారం పిర్యాదు చేశారు .. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ -3 బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 ను కబ్జా చేసి సర్వే నెంబర్ - 274లో పత్రాలతో పర్మిషన్ను తీసుకొని అక్రమ నిర్మాణలను చేపడుతున్నారని అన్నారు. నిజాంపేట్ ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వస్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారిందని తెలిపారు . ఈ కబ్జా వ్యవహారంపై ఇప్పటికే బాచుపల్లి తహసీల్దార్ ఫుల్ సింగ్‌కి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భానుచందర్‌కి మున్సిపల్ కమిషనర్ షబ్బీర్ అలీకి టౌన్ ప్లానింగ్ సరిత కి అనేక అనేక అనే మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేకపోగా కబ్జా దారులకు స్థానిక అధికారులే సహకరిస్తుండడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది కనుక వెంటనే పై కబ్జా, అక్రమ నిర్మాణాలు తొలి గించి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశి.యాదయ్య, పీ.దాస్తగిరి, బి.కుమార్ పాల్గొన్నారు.

# పాదాచారులకు అల్పాహార వితరణ



**తాండూరు అగస్టు 24(జనంసాక్షి):** అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వికారాబాద్ జిల్లా మరియు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ తాండూర్ వారిఆధ్వర్యంలో,ఉదయం సమయంలోపట్టణంలోని శాంతి మహల్ చౌరస్తాలో పాదాచారులకు అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్నదానం గోప్పదన్నారు. ఈ అల్పాహార వితరణ సమర్పకులుగా, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ తాండూర్ అధ్యక్షులు మనోజ్ గౌడ్ నిలిచారు. ఉదయం అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# పేదలకు పట్టాదారు పాసు పుస్తకలను ఇచ్చి ధరణిలో ఎక్కించాలి

- అక్రమ అరెస్టులను ఖండించండి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 25 (జనంసాక్షి):** 1991లో ఇచ్చిన పాస్ పుస్తకాలను స్థానాలలో ధరణిలో ఎక్కించి ధరణి పట్టాదారు పాస్ పుస్తకాలు ఆన్లైన్ లో ఎక్కించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ హయత్ నగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యం లో సాహెబ్ నగర్ కలాం, వెంకటేశ్వర కాలనీ లలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. భూమి మీదకి వెళ్ళిన పేద రైతులను, సిపిఎం నాయకులు అక్రమ అరెస్టును సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సందర్భంగా కీసర నర్సిరెడ్డి మాట్లాడుతూ అబ్దుల్లాపురం మెట్టు మండలం లోని అనాజిపురం గ్రామంలోని రైతులకు 1991లో 281 సర్వే నెంబర్లు 125 మంది రైతులకు పట్టాలిచ్చి పట్టాదారు పాస్ పుస్తకం కూడా ఇవ్వడం జరిగింది, కానీ టిఆర్ఎస్ గవర్నమెంట్ పీరియడ్లో ప్రభుత్వము పట్టాదారు పుస్తకాలు ఇవ్వకుండా నిలుపుదల చేసిందని దానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పేదలు పోరాటాలు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ భూ సమస్యలను పరిష్కరిస్తామని పేదలకు ఇచ్చిన భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి వాగ్దానం చేశారని వారు అన్నారు. ఈ వాగ్దానాలను నమ్మిన ప్రజలు కాంగ్రెస్కు ఓట్లు వేసి గెలిపిస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఇచ్చిన భూములకు పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వకపోవడన్ని చూస్తుంటే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ఆధ్వర్యం లో భూపోరాటానికి వెళ్తే, వెళ్లిన నాయకులని, వచ్చిన ప్రజలని పోలీసులు అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన పట్టాలని రెగ్యులరైజ్ చేస్తూ వారికి పట్టాదారు పాస్ పుస్తకం ఇచ్చి, పేదలకు ఇచ్చిన భూములను స్వాధీనం చేసుకోకుండా పేదల పేరు మీదనే రెగ్యులరైజ్ చేసి వారికి పట్టాదారు పుస్తకాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం నాయకులను కార్యకర్తలను పేద రైతులను తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వ చర్యలను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ముక్తకంఠం తో ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సాహెబ్ నగర్ శాఖ కార్యదర్శి కొత్త గణేష్ గౌడ్, తిరుమల సంధ్య, మూషం నరహరి, బోడ శేఖర్, ఆనంద్, జె నరసింహ, ఇ ఆనంద్, సంతోష, బోడ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌పిఆర్ ఫంక్షన్ హాలులో కేంద్ర పథకాలపై అవగాహన సదస్సు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మూడు నెలల ఆర్థిక సమగ్రత సాంద్రకారణ ప్రచారంలో భాగంగా సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగంచేపట్టిన 3 నెలల ఆర్థిక సమగ్రత్త సాంద్రకరణ ప్రచారలో భాగంగా సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో సోమ వారం రోజు అలియాబాద్ లోని ఎన్‌పిఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. మరి ముఖ్యంగా సైబర్ నేరాల బారిన పడకు ండా ఉండటానికిరీ కే వైసి చేయించుకోవడం వల్ల ఉండే ప్రయోజనాలు ఆర్ బిఐఏజిఎం రెహ్మాన్ ,సైబ రాబాద్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి , ఎల్‌డిఎం శివప్రసాద్ వివరించారు.ఈ కార్యక్రమంలో సెం ట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా కార్పొరేట్ జనరల్ మేనేజర్ ఏడి శ్రీనివాస్ , హైదరాబాద్ జోనల్ హెడ్ దారాసింగ్ నాయక్ , రీజినల్ హెడ్ దిలీప్ కుమార్ భరన్వాల్ ,మునిసిపల్ కమిషనరేట్ ఆఫీస్ మేనేజర్ శ్రీనివాస్ , అలియ బాద్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ మాధురి , రీజనల్ మార్కెటింగ్ చీఫ్ మేనేజర్‌కే ఉమా జానకి మండల కౌన్సిలర్ జ్యోతి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్బంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకి 5,36,22,000.00 రూపాయల చెక్కును అందించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామీర్ మండలంలోని గ్రామాల మహిళా సంఘాల గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

# ప్రపంచ చరిత్ర మహా సభలో పరిశోధన పత్రాన్ని సమర్పించిన డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు



**హయత్ నగర్, ఆగస్టు 25 (జనంసాక్షి):** హయత్‌నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, సీనియర్ సైకాలజిస్టు డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు శ్రీలంక లోని పెరడేనియా యూనివర్సిటీ లో ఆగస్టు 22 – 24 తేదీలలో జరిగిన ప్రతిష్టాత్మకమైన ప్రపంచ చరిత్ర మహా సభలో పాల్గొని "ప్రాచీన భారతదేశ మానసిక ఆరోగ్య దృక్పథాలు: వేద సాహిత్యం నుండి మధ్యయుగ ఆచారాల వరకు" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం పై విస్తృత అంశాలను కవర్ చేస్తూ చరిత్ర, సైకాలజీ, ఆధునిక పరిస్థితులను సమన్వయపరిచిందని వారు పేర్కొన్నారు. ఈ ప్రబంధాన్ని మానసిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ కరుణానాయక ప్రశంసించగా, సైకాలజీ, సైకియాట్రి వైద్యులు కూడా ప్రబంధంలో ప్రస్తావించిన ఆధునిక మానసిక ఆరోగ్య సవాళ్లను విశ్లేషించిన తీరు గురించి వారు అభినందించారని వారు తెలిపారు. అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ఫ్రాన్స్ కి చెందిన ప్రొఫెసర్ ఆస్మండ్ బోపెరచ్చి సర్టిఫికేట్‌ను అందజేశారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి చరిత్ర విభాగం, సైకాలజీ విభాగం అధ్యాపకులు హాజరై మద్దతు తెలిపారు. అంతర్జాతీయ వేదికలో సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని వారు అన్నారు.

# బిజెఎంసి నూతన బిజెపి కార్యవర్గం ఎన్నిక



**రాజేంద్రనగర్, ఆగస్టు25(జనంసాక్షి):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన బిజెపి కార్యవర్గాన్ని బిజెఎంసి బీజేపీ అధ్యక్షుడు కొండ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన బిజెపి ఉపాధ్యక్షులుగా ఎన్.శి9వ గౌడ్, బి.నరేష్ యాదవ్, సి. నవీన్ రెడ్డి లక్ష్మీనరసింహ, ప్రధాన కార్యదర్శి ఎన్. పవన్ సాయి, కార్యదర్శులు గా భగవంతు రెడ్డి భాగ్యలక్ష్మి, ప్రవీణ్ గౌడ్ అనురాధ, కోశాధికారి సూర్య విష్ణు, వివేక్ యాదవ్, మల్లేష్ , నవీన్ యాదవ్, సుభాష్, రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మాలింగం గౌడ్, భీమాఅర్జున్ రెడ్డి , పిఎస్ మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,దామోదర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



**కొడంగల్ ఆగస్టు25 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ తమ బాధ్యత గా భావించి నాటిన మొక్కలను సంరక్షించాలని ఏపీవో రాములు అన్నారు. సోమవారం హస్నాబాద్ గ్రామంలో వనమహోత్సవంలో బాగంగా గుంతలు తీస్తున్నటువంటి కూలీల మాస్టర్ వెరిఫికేషన్‌ను ఏపీవో సందర్శించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి ,క్షేత్ర సహాయకుడు వెంకటప్ప,పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ఏకో ఫ్రెండ్లీ గననాథులను పూజిద్దాం



**రాజేంద్రనగర్,ఆగస్టు25(జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణకు ఎకో గణేశా ప్రతిమలు వాడాలని మణికొండ మున్సిపాలిటీ 8వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్ పెర్కొన్నారు. సోమవారం ఆయన కాలనీ వాసులకు మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే విగ్రహాలు చెరువులో కుంటలలో నిమజ్జనం చేయడం వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని దీనిని విద్యావంతులైన మనము గ్రహించి పర్యావరణ హిత మట్టి గణపతి లను పూజిద్దాOమని, తోటి వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్కాపూర్ టౌన్షిప్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రికరణ పథకం ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది



**చౌదరిగూడ ఆగస్టు 25 (జనంసాక్షి):** వ్యవసాయ యాంత్రీకరణ పథక ంలో భాగంగా వ్యవసాయ యంత్రాలైన బ్యాటరీ, పవర్ పంపులు, కల్టివేటర్లు, కేజీ వీల్స్, రోటవే టర్లు,ట్రాక్టర్ తో విత్తనాలు ఎరువులు వేసే డ్రిల్లు,వ్యవసాయ పనిముట్లు రాయితీపై ఉన్నాయని జిల్లెడు చౌదరి గూడెం మండల వ్యవసాయ అధికారి రాజేందర్రెడ్డి తెలిపారు ..చిన్న సన్న కారు, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50% రాయితీ ఇతరులకు 40 శాతం రాయితీలో ఉన్నాయని చెప్పడం జరిగింధి. కావాల్సిన రైతులు దరఖాస్తుతో పాటు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజు ఫోటో ట్రాక్టర్ తో నడిచే పనిముట్లకు ట్రాక్టర్ ఆర్సిలను జతపరిచి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఇవ్వాలని తెలపడం జరిగింది.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణ సమతుల్యత కాపాడుదాం

- బూడిద రామ్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 25 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పర్యావరణ సమతుల్యత కాపాడాలనే ఒక మంచి ఆలోచనతో రసాయనాల ద్వారా తయారుచేసే విగ్రహాలను కాకుండా సమస్త జీవరాశికి ఎటువంటి నష్టం కలగకూడదనే మంచి ఆలోచనతో దాదాపుగా 1500 మట్టి వినాయక విగ్రహాలను బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా బూడిద రామ్ రెడ్డి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పర్యావరణ సమతు ల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజు,సీఐ మహేందర్ రెడ్డి ,ట్రాఫిక్ సీఐ నర్సింహారెడ్డి , ఎస్ ఐ సాయినాథ్, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు బూడిద నరసింహారెడ్డి , సామల శ్రీనివాసరెడ్డి చిలుకల యాదగిరి, మడుపు గోపాల్, ,గొరిగె రమేష్, మంగ ఐలేష్ , బూడిద రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

- పిఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనసూయ



**హయత్ నగర్, ఆగస్టు 25 (జనంసాక్షి):** తేది. 24.8.2025న వరంగల్లో తలపెట్టిన ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక సభకు అనుమతి ఇవ్వకపోవడమే కాకుండా చైతన్య మహిళా సంఘం కన్వీనర్ జ్యోతిని గద్వాల లో 23 రాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం అప్రజాస్వామికం అని ప్రగతిశీల మహి ళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనసూయ తీవ్రంగా ఖండించారు. మహిళలను రాత్రిపూట పోలీస్ స్టేషన్లలో ఉంచకూడ దన్న కనీ స నిబంధనలను కూడా పాటించకపోవడం విచారకరం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సభలు, సమావేశాలు జరిగినప్పుడల్లా ముందస్తుగా సంఘాల నాయకులను ఏ కారణం లేకుండానే అరెస్టులు చేయటం ప్రభుత్వానికి తగదని వారు పేర్కొన్నారు. ప్రజాస్వామిక పాలనలో పలు గ్యారెంటీలను ప్రక టించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాస్తూ అక్రమ అరెస్టుల పర్వాన్ని నిలిపివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజా ఆస్తుల ఆక్రమణ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న కమిషనర్ అధికారులను నిలదీస్తా



**నిజాంపేట్ ఆగస్టు 25(జనంసాక్షి):** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లు , పార్కులు, ప్రభుత్వ భూములు , చెరువు నందు అక్రమ అనుమతులు నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన నోటీసులతోనే సరిపెడుతూ, అక్రమ దారులకు సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ , టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టే వరకు నిలదీయడమే లక్ష్యంగా పనిచేస్తామని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తెలిపారు. తీసుకోకుంటే మున్సిపల్ కమిషనర్ పై కలెక్టర్‌కిఫి ర్యాదు చేయడమే కాకుండా హైకోర్టులో కేసు వేస్తామని హెచ్చరించడం జరిగింది. కాలనీలో ప్రజల పార్కులు సమస్యలపై కమిషనర్ని నిలదీయడం జరిగింది.

## అల్వాల్‌లో ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్

# ఫుట్‌పాత్‌లపై డబ్బాల తొలగింపు



**అల్వాల్, ఆగస్టు 25(జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ పరిధిలో ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన డబ్బాలను ట్రాఫిక్, జిహెచ్ఎంసి అధికారులు తొలగించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ శంకరయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వ్యాపారాలను తొలగించారు. రహదారులపై నడకకు, వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ట్రస్మా నూతన తాలూకా కమిటీ ఏకగ్రీవం



**కొడంగల్, ఆగస్టు25(జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో వివిధ పాఠ శాల కరస్పాండెంట్స్ ఆధ్వర్యంలో కొడంగల్ తాలూకా ప్రైవేట్ పాఠశాలలా ట్రస్మా కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. .తాలూకా అధ్యక్షు డుగా మసూద్ అలీ, ఉప అధ్యక్షులుగా రమేష్ గౌడ్, రవి. జనరల్ సెక్రెట రీగా రాఘవేందర్ యాదవ్,జెంట్ సెక్రెటరీగా సుధాకర్, ట్రెజరర్‌గా మైపాల్. సభ్యులుగా రాజేందర్, నర్సింలు,నవీన్ కుమార్ ను ఎన్నుకున్నారు.జిల్లా ఉపాధ్యక్షుడుగా వీరేందర్ ,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా డేవిడ్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రస్మ కోర్ కమిటీ మెంబర్ నాగయ్య , రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, బసవరాజు , డివి నరేష్ రాజు, జిల్లా ట్రస్మా ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి , జిల్లా ట్రస్మా కమిటీ అడ్వైజర్ వేణుగోపాల్. , వికారాబాద్ టౌన్ ప్రెసిడెంట్ తిరుమలయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టీ.జీ.ఎస్.పీ.డీ.సీ.ఎల్ స్పాట్ బిల్లింగ్ రోజులు పెంచాలి

- లేఖ ద్వారా 327 యూనియస్ జనరల్ సెక్రటరీ ఇ.శ్రీధర్ కి విజ్ఞప్తి
- తెలంగాణా రాష్ట్ర విధ్యుత్ మీటర్స్ రీడర్స్ అసోసియేషన్-టీజీఎస్ పీడీసీఎల్ కంపెనీ స్పాట్ బిల్లింగ్ కార్మికుల సంఘం



**ఖైరతాబాద్, ఆగస్ట్ 25 (జనంసాక్షి) :** టీ.జీ.ఎస్.పీ.డీ.సీ.ఎల్ స్పాట్ బిల్లింగ్ రోజులు పెంచాలని తెలంగాణా రాష్ట్ర విధ్యుత్ మీటర్స్ రీడర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దోమకొండ సునీత కుమార్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి వెంక టేశ్వర్లు, కోశాధికారి అమృతం శ్రీనివాస్, టీజీఎస్ పీడీసీఎల్ కంపెనీ స్పాట్ బిల్లింగ్ కార్మికుల సంఘం అధ్యక్షులు వడ్ల బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి గడ్డం చిరంజీవి, కోశాధికారి మంచాల సుధాకర్ లు సో మవారం లేఖ ద్వారా 327 యూనియస్ జనరల్ సెక్రటరీ ఇ.శ్రీధర్ కి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.బిల్లింగ్ తర్వాత మిగితా 20 రోజులు పని చేయు టకు సిద్ధంగా ఉన్నామని, కావున తమకు కూడా పెద్ద మనసుతో సెమి స్కిల్డ్ ఆర్డర్ కాపీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. టీ.జీ.ఎన్.పీ.డీ.సీ.ఎల్ లో స్పాట్ బిల్లింగ్ కార్మికులకు ఇచ్చిన సెమి స్కిల్జ్ ఆర్డర్ కాపీ టీజీఎస్ పీడీసీఎల్ లో కూడా ఇవ్వాలని కోరారు. తాము టీజీఎస్ పీడీసీఎల్ కంపెనీ లోని స్పాట్ బిల్లింగ్ కార్మికులకు స్పాట్ బిల్లింగ్ రోజులు తగ్గిం చడం వలన మాకు చాల ఇబ్బంది అవుతుందని అన్నారు. తమకు గాని తమ కుటుంబ సబ్యులకు గాని ఎమర్జెన్సీ హాస్పిటల్ ప్రాబ్లమ్స్ వస్తే పోలేని పరిస్థితి ఉందన్నారు. కావున స్పాట్ బిల్లింగ్ రోజులు తగ్గించడం వలన జీతం కూడా తగ్గిపోయి తమ కుటుంబాలను పోషించలేక పోతున్నామని అన్నారు. కావున తమకు 10వ తేదీ వరకు స్పాట్ బిల్లింగ్ చేయుటకు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే టీ.జీ.ఎన్.పీ.డీ.సీ.ఎల్ కంపెనీ లో తేదీ ఈనెల 6న స్పాట్ బిల్లింగ్ కార్మికులకు ఇచ్చిన సెమి స్కిల్జ్ ఆర్డర్ కాపీ టీ.జీ.ఎన్.పీ.డీ.సీఎల్‌లో కూడా అదే పని చేస్తున్నామని అన్నారు. తమ కుటుంబ సభ్యులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బంట్వారం మండల రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలి

- ఆలస్యం అయితే రైతుల పక్షాన ఆందోళనలు చేపడుతాం
- బిఆర్ఎస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్



**వికారాబాద్ ఆగస్టు 25, (జనంసాక్షి):** బంట్వారం మండల రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికార యంత్రాంగం రైతుల బాధను గుర్తించి వెంటనే యూరియా అదుబాటులోకి తేవాలని, బిఆర్ఎస్ పార్టీ బంట్వారం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు, వర్షాకాలం ప్రారంభంలోనే మండల రైతులకు సరిపడా యూరియా అందుబాటులో పెట్టడంలో బంట్వారం ప్రాథమిక వ్యవసాయ సంఘం అధికార యంత్రాంగం విఫలమైందని దాని ఫలితంగానే ఈరోజు మండల రైతులు యూరియా కోసం ఎదురుచూస్తూ ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాలు పడి పంటలు పాడవుతున్న దుస్థితి రైతంగాన్ని భయందోళనకు గురిచెందుతున్నాయని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో యూరియా కొరత ఏర్పడకుండా ఫిబ్రవరి మాసంలోనే యూరియా డంపింగ్ యార్డులలో నిల్వ ఉంచి రైతులకు సకాలంలో యూరియా అందించడం జరిగేదని గుర్తు చేశారు, మండలంలో సాగు భూమి ఎంత ఉంది ఎంత యూరియా అందుబాటులో పెట్టాలో ముందస్తు చర్యలు లేనందునే ఈరోజు రైతులు అవస్థలు పడుతున్నారని అధికార యంత్రాంగం ఇప్పటికైనా చాకచెక్యంగా వ్యవహరించి వెంటనే రైతులకు సరిపడా యూరియాను బంట్వారం మండలం కేంద్రంలో అందుబాటులో ఉంచాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పడకేసిన దోమ మండల అభివృద్ధి

- గుంతల మాయమైన గ్రామాల రోడ్లను వెంటనే బాగు చేయాలి
- బీజేపీ మండల అధ్యక్షులు బొంగు మల్లేశం




**దోమఆగస్ట్ 25 (జనంసాక్షి):** రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు దోమ మండల పరిధి లో ఉన్న సమస్యల గురించి మండల అధ్యక్షులు బొంగు మల్లేశం అధ్యక్షతన మండల బీజేపీ శ్రేణులతో కలిసి మండలంలో ఉన్న సమస్యల గురించి మండల ఉప తహసీల్దార్ వినతి పత్రం ఇవ్వడం ముక్యంగా ఇందులో అయినాపూర్ నుండి దోమ, మోత్కూర్, మల్లేపల్లి రోడ్ల సమస్య, గొడగొనిపల్లి, దోమ, గంజిపల్లి కలవర్ట్ ల గురించి అదే విదంగా ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల వలన నష్టపోయిన రైతులకి నష్టపరిహారం అందె విదంగా అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం చూపేవిదంగా చొరవ తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల మాజీ అధ్యక్షులు పోరాల అనంత్తయ్య, ప్రధాన కార్యదర్శులు ప్యాట అశోక్ కుమార్, దోమ మండల ప్రధాన కార్యదర్శి దోమ నర్సింలు, ఉపాధ్యక్షులు బోయిని బాబు, సత్యం,మరియు కార్యకర్తలు పుట్టి ఆంజనేయులు, ఇలావోణీ శివ కుమార్, ప్రకాష్, శ్రీధర్, శ్రీకాంత్,శ్రీశైలం యువనాయకులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో హుక్కా కొట్టిన విద్యార్థులు

- పూర్వ విద్యార్థి ఘనకార్యం యూట్యూబ్‌లో చూసి తయారీ



**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి:(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కొత్తపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌లోని కొంత మంది విద్యార్థులు హుక్కాకు బానిసలయ్యారు కొత్తపేట గ్రామానికి చెందిన గతంలో ఇక్కడే చదివిన ఓ పూర్వపు విద్యార్థి ఇంటర్మీడియట్ విద్యార్థి ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న కొంతమంది విద్యార్థులతో కలిసి హాస్టల్ రూమ్ లో తరచూ హుక్కా సేవిస్తున్నారు. యూట్యూబ్ లో చూసి తయారు చేసినట్లు తెలిసింది. నేయిల్ పాలిష్, గుట్కాలు, సిగరెట్లు వయిట్నర్ లను కలిపి మిశ్రమం తయారు చేసి హుక్కా మిషన్ లో వేసి సేవిస్తున్నారు.నిత్యం రాత్రి పూట గోడదూకి హాస్టల్ లోకి ప్రవేశించి లైట్లను ఆర్పేసి హుక్కా సేవిస్తున్నారు. ఈ ఘటన ను నాలుగవ తరగతి విద్యార్థి గమనించాడని అతన్ని కొట్టి బలవంతంగా హుక్కా తాగించారు. ఈ విషయం తెలుసుకున్న వార్డెన్ ఇద్దరు విద్యార్థులను మందలించి హాస్టల్ నుండి ఇంటికి పంపించారు. హాస్టల్‌లో గధులను తనిఖీ చేయగా హుక్కా యంత్రంతో పాటు పలురకాల మత్తు పదార్థాలు కనిపించగా వాటిని దగ్ధం చేశారు...

# ఫీజు రియంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలి

- ఏబివిపి




**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కాలేజీల్లో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం బే షరతుగా తక్షణమే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబివిపి) కూకట్పల్లి, చందానగర్ శాఖల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ మేరకు సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి చందానగర్ లో ఏబివిపి నగర కార్యదర్శి తరుణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఇంజనీరింగ్, ఇతరత్రా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కనీస స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం అందించకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి దిక్కుమాలిన ప్రభుత్వ పాలన కనిపించలేదన్నారు. కేవలం స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ ను ఆసరాగా చేసుకుని ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, ఇది మింగుడు పడని రేవంత్ సర్కార్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని తరుణ్ దుయ్యబట్టారు. గత ఫామ్ హౌస్ ముఖ్యమంత్రి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే, ప్రస్తుత రేవంత్ సర్కారు తామేమీ తక్కువ తినలేదని అంతకంటే అన్యాయంగా విద్యార్థుల జీవితాలను భ్రష్టు పట్టించే పనిలో పడ్డారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజా పాలన పేరుతో రాష్ట్ర ప్రజలకు సేవ చేయాల్సిన రేవంత్ ఢిల్లీ టూర్లలో బిజీగా ఉంటూ తమ పార్టీ పెద్దలకు మూటలు మోసే గుమస్తాగా మారడం తెలంగాణ రాష్ట్రానికి పట్టిన దుర్గతిగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యాభివృద్ధినిమిత్తం ఆ శాఖకు కేవలం 7 శాతం నిధులను కేటాయించడం అంటేనే ప్రభుత్వ విద్యను పూర్తిగా పుట్టి ముంచడమేనని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికే రాష్ట్ర విద్యార్థులందరికీ కలిపి 8312 కోట్ల రూపాయల బకాయి నిధులను విడుదల చేయాల్సి ఉందని, 12 వందల మంది విద్యార్థుల బలిదానంపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ విద్యార్థుల ఆవేదన, ఆక్రందన ప్రారంభమైందని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచించుకోకుంటే, విద్యార్థుల విషయంలో పేషరతుగా దిగిరాకుంటే రాష్ట్ర విద్యార్థులను ఏకం చేసి రేవంత్ సర్కార్ తో తాడోపేడో తేల్చుకుంటామని, ఫామ్ హౌస్ ముఖ్యమంత్రి, మూటలు మోసే ముఖ్యమంత్రుల పాలన తెలంగాణకు ఒక్కరు లేదని నాయకులు తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో చందానగర్ శాఖ నగర సంయుక్త కార్యదర్శి సిద్దు, నగర ఉపాధ్యక్షులు సంతోష్, కార్యవర్గ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి

**మొయినాబాద్ ఆగస్ట్ 25 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పేదలకు సొంతింటి కల నెరవేర్చడం కర్తవ్యంగా నిర్వహిస్తున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకారుల సంఘం చైర్మన్ బాకారం మహేందర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారము మండల కేంద్రంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటూ పేదలు వారి ఇండ్ల వద్ద పనులు చేసుకుంటు న్నప్పటికీ ఇతర పార్టీల నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 48వేల దరఖాస్తులు చేసుకోగా అందులో ప్రభుత్వం ద్వారా దాదాపు 18వేల మందికి ఇండ్లను మంజూరు చేసి వారు ఇండ్లు కట్టుకునే విధంగా కాంగ్రెస్ నాయకులు అండగా ఉన్నారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసి దోచుకుందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ మొయినాబాద్ మండలంలో నిర్మించిన ఎవరికి పంచ లేకపోయారని విమర్శించారు. అధికారులను వివరణ అడిగితే పూర్తిగా పనులు జరగలేదని తెలుపుతూ..కాలాన్ని గడుపుతున్నారని కనీసం డబుల్ బెడ్ రూమ్ మంజూరైన వారికి అర్హులకు అందిస్తే వారి కుటుంబ సభ్యులు సంతోషంగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలో దాదాపు 20నెలల లో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతున్న వాటిని చూసి ఆయా పార్టీలు ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకొని కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళలకు ప్రభుత్వం ద్వారా బిల్లులు బ్యాంకులలో అందుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా యువ నాయకుడు డైనమిక్ లీడర్ ఎంతో ప్రజలకు అండదండలతో



ముందుంటూ మీరే మా ప్రభుత్వం అంటూ ప్రజలను కృషి చేస్తున్న నాయకు డు రేవంత్ రెడ్డిని చూసి ప్రజలు నిలువెత్తున దండా లు పెట్టడం అర్శించదగ్గ విషయమని మహేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకోవాలని డిమాండ్ చేశారు..

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

**మర్పల్లి ఆగస్టు 25 (జనంసాక్షి):** వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేసే మండపాలకు తప్పనిసరిగా పోలీసులు అనుమతి తీసుకోవాలని మర్పల్లి ఎస్సై రవూఫ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాలు ఏర్పాటు చేసిన ఆర్గనైజేషన్ సభ్యులు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా సమాచారం నింపి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మండపాల వద్ద తప్పనిసరిగా వాలంటీర్లు ఉండి ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. https:// policeportal .tspolice.gov.in/index.htm వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుని పోలీస్ స్టేషన్ నందు అనుమతి పొందాలనఅన్నారు.

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదినం వేడుకలు

**తలకొండపల్లి ఆగస్టు 25(జనంసాక్షి):** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.తలకొండపల్లి మండల కేంద్రములో సోమవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని బారాస మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్,నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి జైపాల్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజలకు అరటి పండ్లను అందించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ,ప్రజా గొంతుకై ప్రశ్నించే జన నాయకుడని కొనియాడారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి,జీవితంలో మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాల్గొన్నారు.

## రాజ్యాంగ బద్ధంగానే స్థానికంలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

- ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష
- మద్దతు తెలిపిన గుజ్జారి రాఘవేందర్

**తలకొండపల్లి ఆగష్టు 25(జనంసాక్షి):** స్థానిక సంస్థ ఎన్నికలలో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం వద్దని,చట్ట ప్రకారంగానే స్థానికంలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సత్య గ్రహ దీక్షలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఇంద్రచౌక్ వద్ద ఆర్ కృష్ణయ్య చేస్తున్న బీసీల సత్యాగ్రహ దీక్షకు తలకొండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జారి రాఘవేందర్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సాకులు చెప్పకుండా,గవర్నర్ చేత ప్రత్యేక ఆర్డినెన్స్ ఆమోదింప చేసి చట్ట పరంగానే స్థానికంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని,లేనిచో రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఏకం చేసి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి బారాస మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్,రాజమోని లక్ష్మయ్య,కుమ్మరి మల్లేష్,రావిచెడు స్వామి,కుమ్మరి యాదయ్య,పద్మ శివుడు,కుమ్మరి కృష్ణ,రాజమోని కృష్ణ, అంబటి నరేష్,సుబ్బు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నెట్ వైర్ల తొలగింపుతో మణికొండ ఆర్టిఏలో స్తంభించిన సేవలు



**రాజేంద్రనగర్, ఆగస్టు25 (జనంసాక్షి):** ఇంటర్నెట్ వైర్ల తొలగింపుతో మణికొండ మున్సిపాలిటీ ఆర్టిఏ కార్యాలయంలో స్తంభించిన సేవలు. మణికొండ మున్సిపాలిటీలో ఐదు కిలోమీటర్ల మేర ఇంటర్నెట్ డిష్ వైర్ల తొలగింపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు దీంతో పాటు ఆర్టిఏ కార్యాలయం ఇంటర్నెట్ వైర్లు కూడా తొలగించడంతో కార్యాల యంలో రవాణా సేవలు నిలిచిపోయి, వందల సంఖ్యలో దరఖాస్తులు వచ్చి చేరాయి. రేపటి నుంచి సేవలు పునః ప్రారంభమవుతాయని అధి కారులు చెప్పడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి రవాణా పనుల కొరకు వచ్చిన ప్రజలు తమ పని అవుతుందని చాలా సేపటి వరకు వేచి చూసి, అసహనంతో వెనుతిరిగారు.

## చర్చి గాగిల్లాపూర్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**నిజాంపేట్ ఆగస్టు 25 (జనంసాక్షి):** వరి పొలాల ప్రక్కన షెడ్డు వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేస్తుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుతుబుల్లాపూర్ నియో జక వర్గం దుండిగల మున్సిపాలిటీ సోమవారం ఉదయం అందాజా 6 గంటల సమయంలో చర్చి గాగిలా పూర్ సర్వేనెంబర్ 225 వద్ద ఉన్న వరి పొలం లోని పక్కనే ఉన్న షెడ్ వద్ద ఒక ఆడ మృతదేహం ఉందని వచ్చిన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు గమనించినది ఏమిటంటే ఒక ఆడ వ్యక్తి వయసు అందాజా 45 సంవత్సరాలు వరి పొలంలో ఉన్న షెడ్ వద్ద పడుకోబెట్టి ఉన్నది. అట్టి గుర్తుతెలియని మహిళ గ్రీన్ కలర్ జాకెట్ , ఆరెంజ్ కలర్ చీర ధరించింది. అదేవిధంగా ఆ మహిళ రెండు కాళ్లకు మోకాళ్ళకు కింద గా రెండు చెట్టు బొమ్మలు టాటూగా ఉన్నాయి. అతి మహిళ ఎత్తు 5 అడుగుల నాలుగు అంగుళాలు, రంగు చామన చాయ. అట్టి మహిళ గురించి వాకబు చేయగా స్థానికులు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించడం జరిగింది కేసును నమోదు చేసుకుని మృతురాలి వివరాల గురించి ,మృతికి గల కారణాల గురించి పరిశోధన చేయడం జరుగుతుంది. మృతురాలు ఆచూకీ తెలిసినవారు దుండిగల్ పోలీసులను సంప్రదించగలరని మనవి. అలాగే మరిన్ని వివరా లకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8712568303 8712663279.

## ప్రయాణికుల కోరిక మేరకు ప్రత్యేక బస్సులు నడపాలి

- ఆదాయ మార్గం పెంచేందుకు కృషిచేయాలి
- ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రు షా ఖాన్



**తాండూరు అగస్టు 25 (జనంసాక్షి):** ప్రయాణికుల కోరిక మేరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రు షా ఖాన్ పేర్కొ న్నారు.తాండూరు ఆర్టిసి డిపోను సోమవారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రు షా ఖాన్ సందర్శించారు.డిపోలో కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపోలో ఏఏ ప్రాంతాలకు బస్సు సౌక ర్యం ఉందని ఎక్కువగా రెవెన్యూ వచ్చే ప్రాంతాలను అడిగి తెలుసు కున్నారు. తీర్థయాత్రలు,ఇతర కార్యక్రమాలకు ప్రయాణికుల కోరికలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను నడిపించాలని వివరించారు. ప్రయాణి కులకు ఇబ్బందులు కలగకుండా సమయానికి బస్సులు నడిపించా . ఆదాయ మార్గం పెంచేందుకు కృషి చేయాలన్నారు.అనంతరం డిపో ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేష్ కుమార్, డిపో సిబ్బంది ఉన్నారు.

